# KAKATIYA GOVERNMENT COLLEGE
## HANAMKONDA, WARANGAL (U)

**State Level Online Free Coaching for M.Sc. (Chemistry) Entrance**
**(CPGET-2021)**
(From: 2nd week of August to 2nd/3rd week of September, 2021)

*Organized by*
## Department of Chemistry

**Chief Patron**
Hon'ble **Sri Navin Mittal, IAS**
Commissioner of Collegiate Education, Telangana

**Patrons**
**Dr. D. S. Rajender Singh,** JD, CCE, TS
**Dr. G. Yadagiri,** JD, CCE, TS
**Dr. Ghanshyam,** AGO, CCE, TS

**Advisors**
**Dr. K. Somi Reddy,** Assoc. Prof. Of Chemistry (Rtd)
**Dr. B. Suresh Babu,** Assoc. Prof. Of Chemistry (Rtd)
**Lt. Dr. B. Chandramouli,** Principal, GDC, Narsampet

Convenor
**Dr. B. Ramesh**
Incharge, Dept of Chemistry

Chairman
**S. Ganapathi Rao**
Principal (FAC)

## Resource persons

| | |
|---|---|
| **Organizing Committee** | |
| Dr. B. Ramesh | Dr. Y. Hemasri, Osmania Univeristy, Hyd |
| Kandala Satyanarayana | Dr. S. Prabhakar, CSIR-IICT, Hyd |
| Dr. Vasam Sreenivas | Dr. B. Kavitha, Kakatiya University |
| Dr. K. Vani | Dr.Vipluv Dutt Shukla, Govt. City College, Hyderabad |
| P. Sumalatha | Dr.Nomula Yogi Babu, GDC, Patancheru |
| Ashok Alishala | Dr. P. Ramesh, SR & BGNR GDC, Khammam |
| K. Suneetha | Dr. M. Aruna, GDC (W), Warangal |
| Dr. Ravula Mogili | Dr. M. Aruna, GDC (W), Warangal |
| K. Jagadesh Babu | Smt. I. Vani, GDC, Kukatpally |
| **Faculty from other institutions** | Dr. B. Upender Reddy, GDC, Agraharam |
| Prof. Y. Jaya Prakash Rao, OU | Dr. G. Sreenivas Reddy, GDC (W), Karimnagar |
| Dr. D. Kashinath, NIT, Warangal | Dr. G. Praneetha, GDC (W), Begampet, Hyd |
| Dr. B. Srinivas, NIT, Warangal | Sri. T. Bhaskar, Chemist, KTPS, Paloncha |

# KAKATIYA GOVERNMENT COLLEGE
## HANAMKONDA, WARANGAL (U)

**State Level Online Free Coaching for M.Sc. (Chemistry) Entrance**
**(CPGET-2021) :: 16.08.2021 to 17.09.2021**

*Organized by*

## Department of Chemistry

## Valedictory Programme
**(17.09.2021 :: 4.00 PM)**

**Chief Guest**
**Prof. T. Ramesh**
Hon'ble Vice-Chancellor, Kakatiya University, Warangal

**Guests of Honour**
**Dr. G. Brahmeshwari**
Head, Department of Chemistry, Kakatiya University, Warangal
**Dr. N. Vasudeva Reddy**
Chairman, Board of Studies in Chemistry, Kakatiya University, Warangal

**Special Invitees**
**Dr. K. Somi Reddy**, Assoc. Prof. of Chemistry (Rtd)
**Dr. B. Suresh Babu**, Assoc. Prof. of Chemistry (Rtd)
**Lt. Dr. B. Chandramouli**, Principal, GDC, Narsampet

Convenor
**Dr. B. Ramesh**
Asst Professor & Incharge, Dept of Chemistry

Chairman
**Dr. K. Mallesham**
Principal

**Organizing Committee**

Kandala Satyanarayana, Asst. Professor of Chemistry
Dr. Vasam Sreenivas, Asst. Professor of Chemistry
P. Sumalatha, Asst. Professor of Chemistry
Ashok Alishala , Asst. Professor of Chemistry
K. Suneetha, Asst. Professor of Chemistry
Dr. Ravula Mogili, Asst. Professor of Chemistry
K. Jagadesh Babu , Asst. Professor of Chemistry

ZOOM Meeting Id: **698 403 5790** Passcode: **1234**

epaper.eenadu.net



# ఉచిత శిక్షణ.. ఉత్తమ ర్యాంకులు..!

విద్యానగర్, న్యూస్‌టుడే: ప్రభుత్వ కళాశాలలు పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఉన్నత అవకాశాలు రావాలనే సంకల్పంతో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గ్రామీణ విద్యార్థులకు సైతం ఉన్నత విద్యలో అవకాశాలు మెండుగా రావాలనే లక్ష్యంతో హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ కళాశాల రసాయన శాస్త్ర విభాగం అధ్యాపకులు పదేళ్ల కిందట మహోన్నత ఆశయానికి శ్రీకారం చుట్టి విజయవంతంగా నిర్వహిస్తున్నారు. వివిధ విశ్వవిద్యాలయాల్లో పీజీ రసాయన శాస్త్రంలో ప్రవేశాలకు నిర్వహించే పరీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇస్తున్నారు. ఈ ఏడాది కరోనా నేపథ్యంలో ఆఫ్‌లైన్ తరగతులకు అవకాశం లేకపోవడంతో ఆన్‌లైన్‌లో శిక్షణ ఇవ్వగా పలువురు విద్యార్థులకు ఉత్తమ ర్యాంకులు లభించాయి. మొదటగా అధ్యాపకులు బి.కృష్ణమూర్తి ఆధ్వర్యంలో పదేళ్ల కిందట అధ్యాపక బృందం ప్రారంభించగా ఆ తరువాత డాక్టర్ కె.సోమిరెడ్డి, డాక్టర్ బి.సురేష్‌బాబు, డాక్టర్ బి.చంద్రమౌళి కొనసాగించారు.




ఆన్‌లైన్‌లో శిక్షణ ఇస్తున్న అధ్యాపకుడు




### యూట్యూబ్‌లోనూ అందుబాటులో పాఠాలు..

కరోనా నేపథ్యంలో ఈ ఏడాది 30 రోజుల పాటు ఆన్‌లైన్ పద్ధతిలో అత్యుత్తమ ప్రణాళికతో అనుభవం, అంకితభావం గల అధ్యాపకులతో ఉచిత శిక్షణ అందించారు. ఇందులో శిక్షణ తీసుకున్న విద్యార్థులు సీపీగేట్-2021 ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 4, 5, 6, 10, 11, 17, 20, ఉత్తమ ర్యాంకులతో పాటు మరి కొంతమంది విద్యార్థులు సైతం క్యాంపస్ కళాశాలల్లో సీటు వచ్చేలా ర్యాంకులు తెచ్చుకున్నారు. విద్యార్థులకు మరింత ఉపయోగపడేలా కెమిస్ట్రీ కేజీసీ యూట్యూబ్ ఛానల్‌లో వీడియో పాఠాలను సైతం అందుబాటులో ఉంచారు. నమూనా పరీక్షలు నిర్వహించారు.

### బోధనా బృందం ఇదే...

కాకతీయ ప్రభుత్వ కళాశాల రసాయన శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో ఈ ఏడాది నిర్వహించిన ఉచిత శిక్షణ కార్యక్రమానికి ప్రిన్సిపల్ డాక్టర్ కొప్పుల మల్లేశం ఛైర్మన్‌గా, రసాయన శాస్త్ర విభాగం శాఖాధిపతి డాక్టర్ బి.రమేష్ సమన్వయకర్తగా వ్యవహరించారు. కేడీసీ అధ్యాపకులు కందాల సత్యనారాయణ, వాసం శ్రీనివాస్, పి.సుమలత, అలిశాల అశోక్, కె.సునీత, రావుల మొగిలి, కె.జగదీష్‌బాబు, ఇతర కళాశాల అధ్యాపకులు బి.కవిత, ఎస్. ప్రభాకర్, ఎం.అరుణ, బి.ఉపేందర్ రెడ్డి, దయానంద్‌రెడ్డి, ప్రణీత, కరుణాకర్, సత్యనారాయణ గౌడ్, డి.భాస్కర్‌రావు బోధించారు.

### బోధన విధానం బాగుంది..

**- నేరెళ్ల నందిని, 4వ ర్యాంకు**



కరీంనగర్‌లోని ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ పూర్తి చేశా. ఉత్తమ విశ్వవిద్యాలయంలో పీజీ సీటు సాధించాలనే తపనతో కేడీసీ నిర్వహించిన ఉచిత ఆన్‌లైన్ శిక్షణలో తరగతులు విన్నా. నాకు బాగా ఉపయోగపడ్డాయి. అధ్యాపకులు చెప్పిన విధానం బాగుంది. పీహెచ్‌డీ చేసి ఉన్నత స్థాయిలో స్థిరపడాలనేది నా ఆశయం.

### రాష్ట్ర స్థాయి ర్యాంకు స్ఫూర్తినిచ్చింది...

**- అచ్చిన మల్లేష్, 5వ ర్యాంకు.**



మాది నల్లగొండ జిల్లా. హైదరాబాద్‌లోని సైఫాబాద్ కళాశాలలో డిగ్రీ చదివా. సీనియర్ విద్యార్థులు ఉచిత శిక్షణ గురించి చెప్పారు. దాంతో నేను కూడా శిక్షణలో తరగతులు విన్నాను. వారు చెప్పిన మెలకువలు సైతం నాకు బాగా ఉపయోగపడ్డాయి. రాష్ట్ర స్థాయిలో 5వ ర్యాంకు రావడం ఎంతో స్ఫూర్తినిచ్చింది.

### ఎంతో మందికి మేలు..

**- ఎం. జితేందర్, 6వ ర్యాంకు**



విద్యార్థుల అభ్యున్నతే లక్ష్యంగా ఉచిత శిక్షణను ప్రారంభించడం ఎంతో మంది విద్యార్థులకు మేలు చేసింది. కరోనా నేపథ్యంలో ఆఫ్‌లైన్ శిక్షణ సాధ్యం కాకపోవడంతో విద్యార్థుల ప్రయోజనం దృష్ట్యా ఆన్‌లైన్ ద్వారా శిక్షణ ఇవ్వడం గొప్ప విషయం. పలువురి అధ్యాపకుల పాఠాలు వినే అవకాశం లభించింది. నాకు రాష్ట్ర స్థాయిలో 6వ ర్యాంకు రావడం గర్వంగా ఉంది.

### కష్టానికి తగిన ఫలితం..

**- డాక్టర్ బి.రమేష్, శిక్షణ కార్యక్రమ సమన్వయకులు**



కరోనా నేపథ్యంలోనూ ఉచిత శిక్షణను ముందుకు తీసుకెళ్లాలనే లక్ష్యంతో ఈఏడాది ఆన్‌లైన్ విధానంలో శిక్షణ ఇచ్చాం. మా కళాశాల అధ్యాపకులతోపాటు రాష్ట్రంలోని వివిధ కళాశాలల అధ్యాపకులు కూడా ఇందులో బోధించారు. 600 మంది విద్యార్థులు పాల్గొనగా పలువురు ర్యాంకులు సాధించగా దాదాపు 300 మందికి వివిధ విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో పీజీ సీట్లు వచ్చే అవకాశం ఉంది. కష్టానికి సరైన ఫలితం వచ్చింది.

### మరిన్ని పరీక్షలకు శిక్షణ ఇస్తాం..

**- డాక్టర్ కొప్పుల మల్లేశం, ప్రిన్సిపల్.**



మా కళాశాల రసాయన శాస్త్రం ఆధ్వర్యంలో ఇస్తున్న ఉచిత శిక్షణ వందలాది మంది విద్యార్థులకు ఉపయోగపడుతుంది. ఇదే స్ఫూర్తితో సివిల్స్, గ్రూప్స్ లాంటి పరీక్షలకు సైతం ఉచిత శిక్షణను ఇవ్వాలని ఆలోచిస్తున్నాం. అధ్యాపకుల సేవలు విద్యార్థులకు పూర్తి స్థాయిలో అందాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం.

Date : 16/11/2021 EditionName : TELANGANA( HANUMAKONDA ) PageNo :


COLLEGE